02ATP27_02ATP27.qxd 04-07-2023 PM 11:04 Page 1



## జగనన్న సురక్షలో పాల్గొన్న ఎంపిడీఓ


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ

బ్రహ్మసముద్రం జూలై 04 ప్రభాతవార్త, : మండలంలోని భరవాని తిప్ప పంచాయితీలో వైసీపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఎంపిడీఓ దాసానాయక్,డిప్యూటీ తహశీల్దార్ శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ శెట్టిగారి మంజునాథ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికేట్లను వాలెంటీర్లు,సచివాలయ సిబ్బంది ప్రతి గడపకు తిరిగి ప్రజలకు అవసరమైన సర్టిఫికేట్‌లను గుర్తించిన వారికి మంగళవారం ప్రజలకు అందించారు ఇంకా అవసరమైన సర్టిఫికేట్‌లు ప్రజలు అందుబాటులో లేనివారికి అవసరమైన సర్టిఫికేట్‌లను అందించాలని అన్నారు.ఈ సదావకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడీఓ దాసానాయక్ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీయం సభను విజయవంతం చేయండి- చరణ్


కార్యక్రమంలో మాట్లాడుతున్న చరణ్

బ్రహ్మసముద్రం జూలై 04 ప్రభాత వార్త, : మండల కేంద్రంలోని సర్పంచ్ పూజ అధ్యక్షతన తన వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మంత్రి ఉషా భర్త చరణ్ మాట్లాడుతూ ఈ నెల 8తేదీన కళ్యాణదుర్గంకు మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి జగన్ రైతుదినోత్సవం సందర్భంగా రైతులకు ఉచిత పంటల భీమా పథకం ద్వారా రైతులు వేసిన పంటలకు ఇన్సూరెన్‌ను రైతులఖాతాలలో పార్పువల్ పద్ధతిద్వారా రైతులకు అందించు కార్యక్రమంను మన కళ్యాణదుర్గంలో ప్రారంబిస్తారని ఈ కార్యక్రమంకు మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలుపాల్గోని ఈకార్యక్రమంను విజయవంతం చేయాలని కార్యకర్తలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు,ముఖ్యనాయకులు,కార్యకర్తలు వాలెంటీర్లు,దతితరులు పాల్గొన్నారు.

## మాట చెప్పిన ప్రకారం ఐదవ నెల పింఛన్ అందజేసిన తేదేపా నాయకులు


పెన్షన్ అందజేస్తున్న తేదేపా నాయకులు

శెట్టూరు, జులై 4 ప్రభాతవార్త : ప్రభుత్వం ఇవ్వకుంటే నెలనెల పింఛన్ డబ్బులు మేము ఇస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర్‌నాయుడు 5వ నెల నెరవేర్చారు. కొంత కాలం క్రితం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, శెట్టూరు మండలం, యర్రబోరేపల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో అంద మహిళ మరియమ్మ తనకు పెన్షన్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఒక నెల రోజులపాటు ప్రభుత్వంతో ప్రయత్నం చేసి ప్రభుత్వం ఇవ్వకున్న యెడల తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు అందిస్తానని మాట చెప్పిన ప్రకారం అంధ మహిళకు పెన్షన్ 4 జులై 2023న కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు సూచన మేరకు చంద్రన్న స్పూర్తితో ఉమన్న ఆర్థిక సాయం 2750 అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తను పరామర్శించిన మంత్రి భర్త శ్రీ జరణ్


వైసీసీ కార్యకర్తను పరామర్శిస్తున్న దృశ్యం

కంబదూరు,జూలై 4, ప్రభాతవార్త: మండలంలోని జెక్కిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త హరిజన రమేష్ గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచాన పడ్డాడు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి ఉషాశ్రీ భర్త శ్రీచరణ్ ఆ గ్రామానికి వెళ్లి పరామర్శించారు.అన్ని విధాలుగా వైకాపా అండగా ఉంటుందని భరోసా నిచ్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఆయన వెంట రాష్ట్ర సృజనాత్మక కళాకారుల సంక్షేమ డైరెక్టర్ అండేపల్లి బాబురెడ్డి,జడ్పిటిసి గుద్దేళ్ల నాగరాజు,ఎంపీపీ తిమ్మరాజమ్మ భర్త ములకనూరు గోవిందు,వైస్ ఎంపీపీ లక్ష్మీదేవమ్మ తనయుడు రాళ్ల అనంతపురం భీమేష్,కన్వీనర్ జెక్కిరెడ్డిపల్లి బాలరాజు మాదవ్,ఒబుగానాపల్లి బసప్ప,స్థానిక నాయకులు, వార్డు మెంబర్ కదరంపల్లి ఈరన్న తదితరులు పరామర్శించారు.

## సెబ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనఖీ చేసిన అడిషనల్ ఎస్పీ


రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

కంబదూరు,జూలై 4, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సెబ్ పోలీస్ స్టేషన్‌ను సెబ్ అడిషనల్ ఎస్పీ రామక్రిష్ణ మంగళవారం ఆకస్మికంగా తనఖీ చేసి,పలు కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.సెబ్ స్టేషన్ పరిధిలోని శెట్టూరు, కుందుర్తి,కంబదూరు మండలాలలో ఉన్న రాష్ట్ర సరిహద్దు గ్రామాలలో నిఘా ఉంచి,తరలి వస్తున్న కర్ణాటక మద్యం నివారణ పట్ల తీసుకోవాల్సిన మెళకువలను,సూచనలను సిబ్బందికి తెలియజేశారు.

## దివంగత మంత్రి పివి చౌదరి 33వ వర్ధంతి



దివంగత మంత్రి పివి చౌదరి ఫైల్‌ఫోటో

కళ్యాణదుర్గం టౌన్, జులై 4 ప్రభాతవార్త : దివంగత మంత్రి పివి చౌదరి 33వ వర్ధంతి ఆయన సేవలు చిరస్మరణీయంమని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులుచల్లా రాజశేఖర్ చౌదరి, స్థానిక చల్లా కాంప్లెక్స్‌లో నూతిమడుగు వాస్తవ్యులు, ధర్మవరం శాసన సభ్యులుగా రెండు సార్లు గెలుపొందిన పివి.చౌదరి, పివి నరసింహరావు క్యాబినెట్‌లో, చెన్నారెడ్డి క్యాబినెట్‌లో పురపాలక, దేవాదాయ శాఖ మంత్రిగా విశేషంగా సేవలు అందించారు. కళ్యాణదుర్గంలో జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు, షిర్డిసాయిబాబా దేవాలయం నిర్మాణానికి చౌదరి కృషి చేశారని రాజశేఖర్‌రెడ్డితో స్వర్గీయ నందమూరి తారక రామారావుతో ఎక్కువ చనువు ఉండేది అని గుర్తు చేసుకుని శ్రద్దాంజలి ఘటించారు. లాయర్ కరణం తిప్పేస్వామి, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్‌చౌదరి, జర్నలిస్టు లింగ ప్రసాద్, మురళీ, రోజ్లీ రాజేష్, పొగాకు శర్మస్, బాబా, మహిళా సంఘ అధ్యక్షులు సెలిన చౌదరి పాల్గొన్నారు.

## ఆపదలో 108 వాహనం సేవలు మరవనిది


నూతన అంబులెన్స్‌ను ప్రారంబిస్తున్న నాయకులు, వైద్యులు

డి.హిరేహాళ్ జులై 4 ప్రభాతవార్త : ఆపదలో 108 సేవలు రోగులకు ఎంతో ఉపయోగ పడుతుందని ఈ సేవలు మరవలేనిదని వైకాపా మండల కన్వీనర్ వన్నూరు స్వామి అన్నారు. మంగళవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు శ్రవణ్‌కుమార్, నజనీన్, వైకాపా నాయకులతో కలసి 108 సేవల నూతన వాహనం ప్రారంభించారు. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు విపత్కర సమయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పాత వాహనం స్థానంలో నూతన 108 వాహనం మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, అందుకు సహకరివంచిన తమ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి మండల ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వైద్యులు రోగులకు సేవలందించేందుకు వాహనంను ఉపయోగించుకోవాలని, మారుమూల ప్రాంతాలకు 108 వాహనం చేవలు విస్తరించడం తమకు ఏంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఇందులో కంటి వైద్యులు గంట బాలబాస్కర్, ఎంపిహెచ్ఈఓ రాజశేఖర్, యునాని సిబ్బంది శేఖర్, సర్పంచి శ్రీనివాసులురెడ్డి, ఉప సర్పంచి కరిడి మల్లికార్జున, నాయకులు సింగాడి జగదీష్, రాళ్ళ తిమ్మారెడ్డి, తొండ వెంకటేశులు, సందీప్‌రెడ్డి, సింగాడి మంజునాథ్, నల్లబండ్ల వడ్రప్ప, నాగయ్య, పాల్గొన్నారు.

## సురక్షతో లబ్దిదారుల సమస్యలు పరిష్కారం


సమావేశంలో మాట్లాడుతున్న కన్వీనర్ వన్నూరుస్వామి


దృవీకరణ పత్రం అందిస్తున్న ఖాశీంపీర

డి.హిరేహాళ్ జులై 4 ప్రభాతవార్త : జగనన్న సురక్షతో లబ్దిదారుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతున్నందుకు వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి తెలిపారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలంలోని ఓబుళాపురం, డి.హిరేహాళ్ గ్రామ సచివాలయాల్లో పరిపాలనాధికారి బలరాంరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మండల సచివాలయ కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, వైకాపా శ్రేణులతో కలసి ఆయా సమావేశాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జగనన్న సురక్ష నిరుపేదల రక్ష అని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ముందుచూపుతో ఈ కార్యక్రమం ఎంపికచేసి అధికారులను ప్రజలవద్దకు పంపి సమస్యల పరిష్కారంకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం అదీ ప్రజల సమక్షంలోనే పైసా ఖర్చుకాకుండ వారికి అవసరమైన అన్ని దృవీకరణ పత్రాలు మంజూరు చేయడం అన్నది మహోన్నతమైన కార్యక్రమమని ఇదేకదా ప్రజలవద్దకు పాలన అంటే అని ఆయన ముఖ్యమంత్రి పాలనను కొనియాడారు. జగనన్న ప్రజల అభివృద్ధి కోసం ముందస్తు ప్రణాళికలతో సమాలోచనలుచేస్తూ ముందు కెళ్లడం వైకాపాలో కార్యకర్తలుగా, నాయకులుగా పనిచేయడం గర్వించదగ్గ విషయమని ఆయన చెప్పారు. తాము ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం చూపడం లాంటి కార్యక్రమంతో వైకాపా శ్రేణులకు ప్రజలతో విడరాని బంధం ఏర్పడుతోందన్నారు. జగనన్న పాలనలో అన్ని రంగాలందు లబ్ది పొందిన లబ్దిదారులు మనరాజన్న ముద్దుబిడ్డ మీ పాలకుడు, మీ సేవకుడు అయిన మన ముఖ్యమంత్రికి వచ్చే ఎన్నికల్లో అండగా నిలిచి మరొక్క సారి ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ రెండు సభల్లో పలువురు లబ్దిదారులకు ఆయా శాఖల అధికారులు అక్కడికక్కడే కుల, కుటుంబ సభ్యుల దృవీకరణ తదితర పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, సర్పంచులు మల్లికార్జున, లక్ష్మి, శ్రీనివాసులురెడ్డి, రుద్రేష్, ఉప సర్పంచి కరిడి మల్లికార్జున, మండల మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సీనియర్ నాయకుడు సింగాడి జగదీష్, పాఠశాల కమిటీ ఛైర్మెన్ తొండ వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, సింగిల్‌విండో అధ్యక్షులు విజయకుమార్, నాయకులు సింగాడి మంజునాథ్, పాటిల్ సందీప్‌రెడ్డి, ధర్మేంద్రగౌడ్, సత్యప్ప, ఎరిస్వామి, తిప్పేస్వామి, నాగయ్య, నల్లబండ్ల వండ్రప్ప, ఖాశీంపీర, తిమ్మారెడ్డి, వడియార్ తిప్పేస్వామి, గవిసిద్ధ, రుద్రప్ప, హనుమంతప్ప, తిప్పేస్వామి, కుమారి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

## సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేద్దాం-శ్రీ చరణ్


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కంబదూరు,జూలై 4,ప్రభాతవార్త: కళ్యాణదుర్గంకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 8న విచ్చేయుచున్న సందర్భంగా మంగళవారం కంబదూరు మండల కేంద్రంలో మండల వ్యాప్తంగా వున్న వైసీపీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ భర్త శ్రీ చరణ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈయన మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో జరిగే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సభకు భారీ స్థాయిలో జనం తరలివచ్చి సభను విజయవంతం చేయాలని నాయకులకు,కార్యకర్తలకు సిలుపునిచ్చారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు


అల్లూరి సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, జూలై 4 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి మల్లికార్జున మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య కోసం అల్లూరి సీతారామరాజు చేసిన వీరోచిత పోరాటం మరువలేనిదన్నారు. స్వాతంత్ర్యం కోసం ఆయన ప్రాణాలు అర్పించారన్నారు. ఈ రోజు ఆయన జయంతి ఉత్సవాలను జరుపుకోవడం మన అదృష్టమని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మల్లికార్జున, తంజుల్, ఇమ్రాన్, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## పట్టు రైతుల ఇన్సెంటివ్ బకాయి రూ.12 కోట్లు వెంటనే చెల్లించాలి

### -కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు


అల్లూరికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

హిందూపురం, టౌన్ జులై 4 ప్రభాతవార్త : హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్ పరిధిలో నాలుగేళ్లుగా పెండింగ్‌లో వున్న పట్టు రైతుల ప్రోత్సాహక బకాయిలు 12 కోట్ల రూపాయలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వంగల శశిభూషణ్‌రెడ్డి డిమాండ్ చేశారు. హిందూపురం పర్యటనలో భాగంగా స్థానిక పట్టుగూళ్ల మార్కెట్‌లో సౌకర్యాలను, మార్కెట్ నడుస్తున్న విధానాన్ని రైతులకు అందుతున్న ధరలను రైతులతో అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి షెడ్ల నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక సహాయాన్ని వివరించారు. రైతులకు ప్రోత్సాహకంగా ప్రతి కిలో పట్టుగూళ్లకు 50 రూపాయల చొప్పున అందవలసిన సహకారం అందుతుందా లేదా అని రైతులను విచారించగా వారు ఎటువంటి సహాయం అందలేదని తెలిపారు. అనంతరం మార్కెట్ సేల్స్ ఆఫీసర్ లక్ష్మిరెడ్డిని వివరాలు కోరారు. రైతులకు రావాల్సిన ఇన్సెంటివ్ 12 కోట్ల రూపాయల బకాయి వుందని వాటిని ప్రభుత్వం ఇంకను విడుదల చేయలేదని బదులిచ్చారు. అనంతరం సంబంధిత అధికారికి ఫోన్ చేసి మాట్లాడుతూ బకాయిల మొత్తాన్ని వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పట్టుగూళ్ల మార్కెట్ ఆవరణలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా ఆయనకు పార్టీ కార్యకర్తలతో కలిసి పుష్పాంజలి ఘటించి స్మరించారు. తరువాత సువర్ణభారతి కళాశాలలో యాజమాన్యం వారిని కలిసి నరేంద్రమోడి 9 సంవత్సరాల పాలన విజయాలకు సంబంధించిన పుస్తకాలను అందించి వారికి ఈ 9 సంవత్సరాల కాలంలో దేశంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. హిందూపురం మార్కెట్‌యార్డు వెళ్లి మార్కెట్ ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ అధ్యక్షతన ట్రేడర్స్‌తో సమావేశాన్ని నిర్వహించి వారికి నిత్యావసరవస్తువులైన చింతపండుపై జీఎస్టి తొలగించిన విషయాన్ని అలాగే దేశంలో పంటలకు సంబంధించిన వ్యాపార లావాదేవీలకు అనుసంధానిస్తూ ఏర్పాటు చేసిన ఈనాం గురించి తెలియచేస్తూ వాటి వల్ల కలుగు లాభాలను తెలిపారు. మార్కెట్‌యార్డు అభివృద్ధికి కావాల్సిన నిధుల విషయమై అడిగి తెలుసుకోవడం జరిగింది. మార్కెట్‌యార్డులో రైతులకు సరైన వసతి కల్పన సౌకర్యాలు లేవని హాజరైన వర్తకులు తెలిపారు. మార్కెట్ సెక్రటరీని పంట అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు తగు సౌకర్యాలు కల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారథి, కిసాన్ మోర్చా రాయలసీమ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, నాయకులు రమేష్‌రెడ్డి, ఆదర్శ్, శంకర్, రవితేజరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు వన్నె తెచ్చిన రోశయ్య



చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బాలాజీమనోహర్, తదితరులు

హిందూపురం, జూలై 4 ప్రభాత వార్త : మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నేత బాలాజీమనోహార్ ఆధ్వర్యంలో వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ రంగాలకు వన్నెతెచ్చిన ఆదర్శనీయులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమీవుల్లా, జమీల్, పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన గంగాభవాని


సీటు సాధించిన గంగాభవాని

చిలమత్తూరు, జూలై 4 ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన గంగాభవాని మంగళవారం విడుదలైన ఫలితాల్లో గ్లోబల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన గంగాభవానికి సీటు దక్కింది. రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్ విశ్వవిద్యాలయంలో నూజివీడులో సీటు వచ్చినట్లు విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, గ్లోబల్ ఇనిస్టిట్యూట్ వారు తెలిపారు. అనంతరం విద్యార్థి గంగాభవానిని అభినందిస్తూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని మాట్లాడుతూ 10వ తరగతిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు, మెలకువలతో పాటు గ్లోబల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ వారు అందించిన మెటీరియల్, టీచింగ్, గణితంలో చిట్కాలు సీటు సాధించేందుకు తనకు ప్రధాన కారణమయ్యాయని తెలిపారు.

## మార్కెట్ యార్డ్ అభివృద్దే ధ్యేయం

### - నాసిరకంగా పనులు చేపట్టిన టీడీపీ - అసంపూర్ణంగా ఉన్న ఎపి మార్కెట్ యార్డ్‌ను పరిశీలించిన వడిత్యా బోజరాజు నాయక్


గేట్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

కణేకల్లు, జూలై 4,ప్రభాతవార్త: పట్టణంలోని అసంపూర్ణంగా మాగాలా ఉన్న ఉప మార్కెట్ యార్డ్‌ను రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మెన్ వడిత్యా బోజరాజు నాయక్ పరిశీలించారు.ప్రభుత్వం 2015వ సంవత్సరంలో సుమారుగా 90 లక్షల నిధులతో 50 శాతం నిధులతో ఇక్కడ రాయదుర్గం ఉప మార్కెట్ యార్డ్‌కు సంబందించిన భవనం 14.5 లక్షలతో ప్రహరి గోడ నిర్మాణాన్ని చేపట్టింది.ఉప మార్కెట్ యార్డ్ భవనాన్ని పరిశీలించిన బోజరాజు నాయక్ మాట్లాడుతూ టీడీపీ నాసిరకంగా పనులు చేపట్టింది,ఈ ప్రాంతానికి చేరుకోవడానికి కనిసం రహదారి కూడా ఏర్పాటు చేయలేక పోయింది,అగ్నెంలో ప్రధాన గేటును ఏర్పాటు చేయడంతో అభావృద్ధి పురోగతి పనులు ఎక్కడ వేసిన గోంగలి అక్కడే సీమెతలు తలపిస్తున్నియి.ఈ ప్రాంతంలో రైతులు ఎక్కువ,రైతులకు అత్యవసరం మార్కెట్ యార్డ్ భవనాలు, వీటిని కూడా గత ప్రభుత్వం సక్రమంగా నిర్మించలేకపోయిందన్నారు.దారి కోసం నిర్మాణ ధశలో ఉన్న ఉప మార్కెట్ యార్డ్ పై భాగాన రైతులకు సంబంధించిన కొంత స్థలం కోసం రైతులతో చర్చించాలని తహశిల్దార్ రజక్ వలిని ఆదేశించారు.ఉప మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోరకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు.సంక్షేమాన్ని కార్యదర్శి సునీత,తహశీల్దార్ రజక్ వలి,సీనియర్ అసిస్టెట్ గోవిందరెడ్డి,సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో సంక్షేమ పథకాలు చేరువ

### -ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్


మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఇక్బాల్

చిలమత్తూరు, జూలై 4 ప్రభాతవార్త : జగనన్న సురక్ష పథకం ద్వారా లబ్దిదారులకు ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు చేరువ అవుతున్నాయని ఎంఎల్‌సి ఇక్బాల్ పేర్కొన్నారు. మండలంలోని శెట్టిపల్లి గ్రామ పంచాయతీ కేంద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ అర్హత వుండి వివిధ చిన్న కారణాలతో సంక్షేమ పథకాలకు దూరమైన వారిని ఒడిసి పట్టి లబ్ది పొందేందుకే జగనన్న సురక్ష పథకం లక్ష్యమన్నారు. వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయం ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి వారికి అవసరమైన సర్టిఫికెట్లు, అర్హులైన సంక్షేమ పథకాలకు అవసరమైన వాటిని సమకూర్చే కార్యక్రమాన్ని చేపడుతున్నారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి హిందూపురం నియోజకవర్గం మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచు చామంతి, వైస్ఎంపిపి అంజలీదేవి, తిరుమలేష్, మురళి, జనార్ధన్‌రెడ్డి, బాబేనాయక్, వేణుగోపాల్‌రెడ్డి, మునిశంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన


దృవీకరణపత్రాలను అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, జులై 4 ప్రభాతవార్త : ప్రజల వద్దకే ప్రభుత్వం సేవలు తీసుకెళ్లడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వైకాపా నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మానేపల్లి గ్రామంలో సచివాలయం వద్ద జగనన్న సురక్ష గ్రామసభ నిర్వహించారు. వారం రోజుల పాటు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి లబ్దిదారులతో మాట్లాడి వారికి కావాల్సినటువంటి 11 రకాల దృవీకరణపత్రాలను ఉచితంగా లబ్దిదారులకు అందచేస్తారు. ఈ సందర్భంగా ఏపిఎంఐపి పిడి సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా 643 దృవపత్రాలు అవసరమని ప్రజల నుండి వచ్చాయని అందులో 579 దృవీకరణపత్రాలను పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, సర్పంచు నిర్మల వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడిఓ నరసింహనాయుడు, తహశీల్దార్ బాబు, వైసిపి నాయకులు శంకరప్ప, వెంకటాచలపతి, ప్రభాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల వద్దకే ప్రభుత్వ సేవలు


ద్రువ పత్రాలను అందిస్తున్న ప్రజా ప్రతినిధులు అధికారులు

కనగానపల్లి, జులై 4 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రజలందరికీ పథకాలు అందించే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారంచుట్టారని ప్రజా ప్రతినిధులు అన్నారు. మండల పరిధిలోని తగరకుంట గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గ్రామ సచివాలయం వద్ద నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. జగనన్న సురక్ష కార్యక్రమం బృహత్తర కార్యక్రమానికి అధికారులు, వాలెంటీర్లు ఇళ్ల వద్దకు వచ్చి ప్రభుత్వ పతకాలతోపాటు 11 రకాల సేవలు కూడా అందజేయడం లాంటి వన్ని పేద ప్రజలకు అందాలనే ఉద్దేశ్యంతో సీఎం జగన్ ఈ కార్యక్రమం చేపట్టారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి, జడ్పిటిసి మారుతిప్రసాద్, స్థానిక ఎంపిటిసి నలపగారి కృష్ణారెడ్డి, ఎంపిపి భాగ్యమ్మ, ఎంపిడిఓ అలివేలమ్మ, తహశీల్దారు రమాదేవి, ఈఓఆర్డి అనిల్‌కుమార్, గ్రామ పంచాయితీ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, నాయకులు గంగుల సుధీర్‌రెడ్డి, వెంకటరాముడు, ఎస్టీసెల్ నాయకులు సోమే నాయక్, సచివాలయ కన్వీనర్ ప్రభంజన్‌రెడ్డి, అధికారులు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలకు శాశ్విత పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### - ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా ఎన్ని కుయుక్తులు పన్నినా రాష్ట్రానికి మళ్లీ సీయం జగనే - వజ్రకరూరులో జరిగిన జగనన్న సురక్ష క్యాంపులో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త

దీర్ఘకాలిక సమస్యలకు శాశ్విత పరిష్కారం చూపాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని అందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండల కేంద్రంలో మంగళవారం సర్పంచ్ మోనలిసా అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష క్యాంపుకు ఆయన అగ్రి అడ్వైజరీ బోర్డు జిల్లా ఛైర్మెన్ రాజశేఖరరెడ్డి, ఎంపీపీ రమావత్ దేవిబాయి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, ఎంపీడీఓ విజయలలిత, తహశీల్దార్ అనీల్‌కుమార్‌లతోపాటు ముఖ్య అతిధిగా హాజరై వారితో కలిసి లబ్దిదారులకు 11 రకాల సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొంటున్నారన్నారు. అయితే ప్రజలకు జరుగున్న మంచిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా దుష్ప్రచారాలు చేస్తున్నాయని ఎవరెన్ని కుయుక్తులు పన్నినా రాష్ట్రానికి మరొకమారు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈ విషయాన్నే టైమ్స్ నౌ సర్వే స్పష్టం చేసిందన్నారు. 8న కళ్యాణదుర్గంలో జరిగే రైతు దినోత్సవ కార్యక్రమానికి సీయం జగన్ హాజరవుతున్నారని రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


లబ్దిదారులకు సర్టిఫికేట్లు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

05ATP27_05ATP27.qxd 04-07-2023 PM 11:07 Page 1



# గొప్ప దేశభక్తుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు

-ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా జయంతి వేడుకలు



పాలిటెక్నిక్ కళాశాలలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళలర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గొప్ప దేశభక్తుడని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎన్.సులోచన పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతిను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అల్లూరి జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక ఆధ్యాయమని సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దానికొరకే 27 ఏళ్ల వయసులోనే తన ప్రాణాలు అర్పించిన స్పూర్తి ప్రధాతని ఆయన పోరాట పటిమను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వెంకటేష్‌నాయక్, అధ్యాపకులు బి.చంద్రంబాబు, జి.రాజేష్‌కుమార్, సి.చంద్రమోహన్, సి.వి.చైతన్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ, ట్రిపుల్ యియియి విభాగాధిపతి సాంకేతిక మాధ్యమం ద్వారా విద్యార్థులకు సందేశమిచ్చారు.

# రేపు పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బహిరంగ వేలాలు

- ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 6వ తేదీన గురువారం బహిరంగ వేలాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రటకనలో తెలిపారు. భక్తుల తలనీలాలు సేకరణ, టెంకాయలు విక్రయం, కొబ్బరి చిప్పలు సేకరణ, పాత్ర సామానులు బాడుకలు ఇచ్చుకొను హక్కుతోపాటు కలకలుపు బియ్యం బేడలను విక్రయించడానికి బహిరంగ వేలాలు నిర్వహిస్తున్నామన్నారు. సంవత్సరం కాల పరిమితికి నిర్వహిస్తున్న వేలాల్లో పాల్గొనదలచిన పాటదారులు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. దేవస్థానానికి బకాయిలు ఉన్నవారు, ఇతరత్రా లావాదేవీలు కల్గిన వారు వేలాల్లో పాల్గొనరాదని వేలం ముగిసిన వెంటనే హెచ్చు పాటదారు పాట మొత్తంలో సగం చెల్లించి రసీదు పొందాల్సి ఉంటుందన్నారు. మిగిలిన మొత్తాన్ని నెలరోజులలోపు చెల్లించాలి ్స ఉంటుందని అలా చెల్లించని పక్షంలో వేలం రద్దుచేసి తిరిగి వేలం వేయడం జరుగుతుందని ఈఓ వివరించారు.

# మాయ మాటలతో విద్యార్థులను మోసం చేస్తున్న సీయం జగన్

- 'ఫీజు ఎక్కడ కంస మామ?' పోస్టర్ల విడుదలలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు



ఫీజు ఎక్కడ కంస మామ? పోస్టర్లు విడుదల చేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త

రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యోగులను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాయమాటలతో మోసం చేస్తున్నారని టీఎన్ఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు ప్యారం భరత్, జిల్లా కార్యనిర్వహక కార్యదరి ్శ సుధాకర్ విమర్శించారు. పట్టణంలోని స్థానిక ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వద్ద మంగళవారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన ఫీజు ఎక్కడ కంస మామ? వాల్‌పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి వారు విడుదల చేసి వాటిని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల గోడలకు అతికించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా రాష్ట్రంలో జగన్ పాలన సాగుతోందని విద్యా దీవెనతో మోసం చేస్తూ అమ్మఒడికి అడ్డంకులు సృష్టిస్తూ పెండింగ్‌లోవున్న ఫీజు బకాయిలు విడుదల చేయకుండా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నారని వాపోయారు. 2024లో నారా చంద్రబాబునాయుడు సీయం అయితేనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిన విద్యావ్యవస్థ గాడిలోకి వస్తుందన్నారు. ఓట్ల రాజకీయాలు చేస్తున్న జగన్‌వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజు రోజుకూ దిగజారుతోందని వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముష్టూరు శివ, ధనరాజ్, అఖిల్, గురు ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కులధృవీకరణ పత్రంకై ఓ అర్జీదారుడు హల్‌చల్

- ఎంత మొత్తం డిమాండ్ చేస్తారు ఇస్తానంటూ తహశీల్దార్‌పై ఆగ్రహం

గుంతకల్లు, జూలై 04 ప్రభాతవార్త

గుంతకల్లు పట్టణ పరిధిలోని సత్యనారాయణపేటకు చెందిన ఎ.మనోహర్ అనే వ్యక్తి కులధృవీకరణ పత్రంను డిమాండ్ చేస్తూ తహశీల్దార్‌ను నిలదీసిన సంఘటన స్థానిక రెవెన్యూ కార్యాలయ ంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక అధికారుల సమాచారం మేరకు.. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు లేమిగా ఉన్న మాదసి కురుబ, మాదిరి కురుబ (ఎస్‌సి) కులానికి చెందిన కులధృవీకరణ పత్రం కోసం సదరు భాధిత అర్జీదారుడు ఎ.మనోహర్ కసాపురం-2 సచివాలయంలో అర్జీ దాఖలు చేశారన్నారు. కాగా ప్రభుత్వ చట్ట నిభంధనలలో సదరు కులం పేరు నమోదు లేమిగా ఉందని, ఈ విషయంలో ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి ఆదేశాల మేరకు తాము విధుల నిర్వహణతో సంపూర్ణ సహకారం అందిస్తామని తహశీల్దార్ బి.రాము భాధితునికి తెలియచేశారు. దీంతో సదరు భాధిత అర్జీదారుడుతో పాటు కుల సంఘం నాయకుడు రెవెన్యూ కార్యాలయంలో హల్‌చేస్తూ తహశీల్దార్‌ను నిలదీశారు. గుంతకల్లు పట్టణంకు పక్కనే ఉన్న వజ్రకరూరు మండల రెవెన్యూ కార్యాలయంలో నరేష్ అనే కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా తమ బంధువులు సదరు కులధృవీకరణ పత్రంను పొందారని, ఇక్కడ ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తూ మీరు ఎంత మేరకు మొత్తం డిమాండ్ చేస్తున్నారని, అందుకు తాను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానని బిగ్గరగా కేకలు వేస్తూ తహశీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో స్థానికంగా ఉన్న అధికారులు, సిబ్బంది అతని ప్రవర్తన పట్ల అసహనం వ్యక్తం చేస్తూ అధికారులుగా తమ స్థాయిలో విధులను నిర్వహిస్తున్నామని, సదరు కులంకు చెందిన వివరాలు తమ రికార్డులలో లేవన్న సత్యాన్ని గుర్తించాలని, మీ అర్జీపై ఉన్నతాధికారులకు నివేదికలను అందచేసి వారి ఉత్తర్వుల మేరకు న్యాయం అందచేస్తామని సముదాయించడం విశేషం.

# కమ్మూరులో గడప గడపకు మన ప్రభుత్వం

- హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



కమ్మూరులో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో బ్రోచర్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరుకాగా ఘన స్వాగతం లభించింది. స్థానిక పెద్దమ్మ-మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ బ్రోచర్లను పంపిణీచేసి స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉరవకొండ తదితర గ్రామాల్లో కోర్టులో పెండింగ్‌లోవున్న ఇంటిస్థలాల సమస్య త్వరలోనే పరిషా ్కరం అవుతుందని నియోజకవర్గంలో మరో 2వేల మందికి త్వరలోనే ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగారెడ్డి, ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బరత్నమ్మ, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మెన్ మేరీ నిర్మలమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు వడ్డే గంగాధర్, జేసీఎస్ కన్వీనర్ దేవేంద్ర, నాయకులు తుప్పటి హరీస్, బైరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

# దళితులను అవమానించిన ఆలయ పూజారి లింగాయత నాగరాజుపై చర్యలు తీసుకోవాలి

- ఎమ్మార్పిఎస్ నాయకుల డిమాండ్



నిరసన తెలియజేస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

శెట్టూరు, జులై 4 ప్రభాతవార్త

గురుపౌర్ణమి సాక్షిగా దళితులను అవమానించి, ఆలయం నుంచి బయటకు వెళ్లిపోవాలని అవమానించిన పూజారి లింగాయత నాగరాజు ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో తిప్పనపల్లి దేవాలయం దగ్గర బైఠాయించి బాధితులతో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పిఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప ప్రమాదిగ, ఎమ్మార్పిఎస్ అనంతపురం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం తిప్పలపల్లి గ్రామంలో గల వీరమాస్యమ్మ దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా పూజారి లింగాయత నాగరాజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మొలకలేడు అంబేద్కర్‌నగర్‌కు చెందిన హరిజన తిమ్మరసు అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయంలోకి వెళ్లి పూజా కార్యక్రమంలో ఉన్నది గమనించిన అర్చకులు లింగాయత నాగరాజు, మాదిగల గుడిలోకి రాకూడదు మొదట బయటికి వెళ్లండి అని, కులం పేరుతో దూషించి అవమానించారు. ఈ విషయంలో మనస్థాపానికి గురైన హరిజన తిమ్మరసు, చేసేదేమీ లేక, స్థానిక ఎస్సై యువరాజుకి, ఎమ్మార్పిఎస్ నాయకులకు తెలియజేయగా, మంగళవారం ఉదయం 10 గంటలకు తిప్పనపల్లి దేవాలయం దగ్గర ప్రజా సంఘాల నాయకులతో కలిసి బయటాయించి, మాదిగల గుడిలోకి రాకూడదని, మొదట గుడి బయటకు వెళ్లిపోవాలని, అంటరాని వారిగా చూస్తూ.. కులం పేరుతో దూషించి అవమానించిన అర్చకులు లింగయత నాగరాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెట్టి తిప్పేస్వామి, మల్లెల మహేష్, నారాయణ, గజ్జల వన్నూరుస్వామి, చిరంజీవి యాటకల్లు రామ్మూర్తి, బాబు, రామన్న, విజయ్‌కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమానికే ప్రభుత్వ పథకాలు



ఎంపిపి విశాలాక్షి మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జూలై 4 ప్రభాతవార్త

ప్రజల అభ్యున్నతి, సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎంపిపి విశాలాక్షి పేర్కొన్నారు. మండలంలోని ఊబిచెర్ల గ్రామంలో మంగళవారం సర్పంచు చిందబరయ్య అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు రూపాయి ఖర్చు లేకుండా అందించేందుకు ఈ కార ్యక్రమాన్ని చేపట్టామన్నారు. నెలరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ధృవపత్రాలు కావాల్సిన వారికి అందచేయడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, వైస్‌ఎంపిపి నాగేశ్వరమ్మ, ఊటకల్లు సర్పంచు లహరి, నాయకులు లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, రామరంగారెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఏపిఓకి సన్మానం



ఏపిఓని సన్మానిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, జులై 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బదిలీపై వెళ్లిన ఏపిఓ కృష్ణమూర్తికి ఘనంగా మండల పరిషత్ అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా ఏపిఓ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. బెలుగుప్పలో 2.8 సంవత్సరాలు ఉపాధి పనులకు సంబంధించిన పనులను మండలంలో అందరికి పనిని కల్పించి వారితో ప్రశంసలు పొందానని తెలిపారు. ప్రతి ఒక్కరికీ బదిలీ అనేది ఉంటుందని, ఈ రోజు నేను ఏపిఓగా గుంతకల్లుకి ఏపిఓగా వెళ్తున్నానని తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న గుల్జారీలాల్ నందా సేవలు చిరస్మరణీయం

- మన్యం వీరుడు అల్లూరి ఉద్యమాలకు స్పూర్తి ప్రధాత
- ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ



ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త

దేశానికి రెండువ ర్యాయాలు ప్రధాన మంత్రిగా పనిచేసిన అనుభవశాలి, భారతరత్న గుల్జారీలాల్ నందా, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద, వంగవీటి మోహనరంగ చిరస్మరణీయులని విద్యావేత్త డి.ఎర్రిస్వామి పేర్కొన్నారు. నందా, అల్లూరి, రంగ జయంతి, వివేకానంద వర్ధంతిలను పురస్కరించుకొని బుధవారం శ్రీ విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమం ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యావేత్త డి.ఎర్రిస్వామి మాట్లాడుతూ గుల్జారీలాల్ నంద తొలిసారి జవహర్‌లాల్ నెహ్రూ మరణానంతరం, రెండవసారి లాల్‌బహుదూర్‌శాస్త్రి మరణానంతరం దేశ ప్రధాని బాధ్యతలు నిర్వహించారన్నారు. 1997లో ఆయనకు భారత రత్న పురస్కారం లభించిందని కొనియాడారు. బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి స్వాతంత్ర్యోద్యమంలో ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడి బ్రిటీష్ పాలకుల చేతిలో దేశం అమరుడయ్యారని ఆయన పోరటతత్వం నేటి యువతకు స్పూర్తి దాయకమని కొనియాడారు. జాతిని మేలుకొలిపిన ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన వంగవీటి మోహనరంగ స్పూర్తి ప్రధాతలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సహాయకులు మిడతల చంద్రమౌళి, రాంబాబు, ముద్దలాపురం రాజు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# 10న ఉరవకొండలో విద్యార్థి చైతన్య సదస్సు

- ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ విద్యార్థి ఐక్య వేదిక



చైతన్య సదస్సు కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త

ఈనెల 10వ తేదీన ఉరవకొండ పట్టణంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ విద్యార్థి ఐక్య వేదిక ఆధ్వర్యంలో విద్యార్థి చైతన్య సదస్సు నిర్వహిస్తున్నట్లు ఐక్య వేదిక గుంతకల్లు డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ రాము తెలిపారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం ఐక్య వేదిక మండల అధ్యక్షులు కార్తీక్, ఉపాధ్యక్షులు ఆది తదితరులతో కలిసి సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ కనీస మౌళిక సదుపాయాలు కల్పించని పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాలికలపై హత్యాచారాలు తదితర అంశాలపై చైతన్య సదస్సు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ శాంతకుమార్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి సంతోష్‌నాయక్, కార్యదర్శి కురుగుంట ఓబులేసు, గుంతకల్లు మండల అధ్యక్షులు ప్రసాద్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు మద్దలచెరువు వెంకీ, ప్రధాన కార్యదర్శి ఎం.ప్రకాష్ హాజరవుతారన్నారు.

# ఘనంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- నియోజకవర్గంలో కేక్‌లు కట్‌చేసిన అభిమానులు



అనంతపురంలో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం నియోజకవర ్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రం అనంతపురంలో ఆయన నివాసగృహానికి వెళ్లి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, ఆయన అభిమానులు మాట్లాడుతూ పిలిస్తే పలికే నాయకుడు, కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన నేనున్నాని భరోసా ఇచ్చే ప్రియతమ నేత వై.మధుసూదన్‌రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఎన్నో ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వై.మధుసూదన్‌రెడ్డి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# తమ స్వార్థం కోసం కులాన్ని వాడుకోవడం సరికాదు

**తాడిమర్రి, జులై 4 ప్రభాతవార్త** : తాడిమర్రి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీకి దళిత నాయకులు గణేష్ అనే వ్యక్తికి చెందిన చీనీ మొక్కలను నరికి వేయడంలో వైకాపా దళిత నాయకుల హస్తం ఉందని టీడీపీ నాయకులు ఆరోపించడం సరికాదని దళిత వైకాపా నాయకులు పెద్ద ఓబులేసు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పిఎస్ నాయకులు పెద్ద ఓబులేసు మాట్లాడుతూ.. స్వార్థం కోసం కులాన్ని అడ్డుపెట్టుకుని గణేష్ తదితర కార్యకర్తలు పార్టీ నాయకులను బెదిరించడం, అంటగట్టడం సరికాదన్నారు. వైకాపా నాయకులపై నిందలు వేయడం కోసం అతనే కొన్న మొక్కలను పెరికి వేసి ఆ దుశ్చర్యను ఎమ్మెల్యేకి, ముఖ్యమంత్రికి, వైకాపా నాయకుల మీద వేయడం సరికాదని అన్నారు. ఇందుకోసం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు సంఘటనా స్థలానికి చేరుకుని విషయం తెలియకుండా గణేష్ చెప్పిన మాటలను నమ్మి వైకాపా నాయకులపై నిందలు వేయడం అవివేకమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులతోపాటు దళిత నాయకులు లక్ష్మన్న, నరసింహులు, బండారు గణేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్ మీట్‌లో మాట్లాడుతున్న దళిత వైకాపా నాయకులు

# భూములిచ్చిన రైతన్నలకు పరిహారం చెల్లించి ముఖ్యమంత్రి పర్యటన చేపట్టాలి

- టీడీపీ యువ నేత ఉన్నం మారుతి చౌదరి



వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, జులై 4 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ అధికారికి బ్రహ్మసముద్రం మండలం కోనాపురం పంచాయితీకి చెందిన పలువురు రైతులతో కలిసి టీడీపీ యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి వినతిపత్రం అందజేశారు. హంద్రీనీవా బ్రాంచ్ కెనాల్ కొరకు భూములు ఇచ్చిన రైతులకు వెంటనే వారి భూ పరిహారాన్ని చెల్లించిన తరువాత కళ్యాణదుర్గంలో సిఎం జగన్ అడుగు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. మీ నాన్న రాజశేఖర్‌రెడ్డి జన్మదినాన్ని రైతు దినోత్సవంగా జరుపుతున్న వెంటనే కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు నీళ్లు అందించే బృహత్తర కార్యక్రమానికి 1450 ఎకరాలు భూములు ఇచ్చిన రైతన్నలకు తక్షణమే డబ్బులు చెల్లించి రైతులపై నీకున్న మమకారాన్ని చాటుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కేవలం 40 మంది రైతులకు మాత్రమే పరిహారం ఇచ్చారని, మిగిలిన రైతులకు పరిహారం ఇవ్వకుండా కళ్యాణదుర్గంలో పర్యటన చేపడితే నియోజకవర్గంలోని మిగిలిన రైతులతో కలిసి కచ్చితంగా అడ్డుకు తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటేశులు, మాజీ సర్పంచు దండు సత్యనారాయణ, మాజీ ఎంపిపి వన్నూరుస్వామి, చిన్నమల్ల చౌదరి, చంద్రమోహన్, బోయలపల్లి బొజ్జన్న, దాసరి గోపి, తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి రామ్మూర్తినాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు కృష్ణమూర్తి, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు చెన్నమల్ల ఈశ్వర్, యల్లప్ప, చనమల్లప్ప, భాస్కర్, కరెన్న, దుర్గేష్, తిమ్మప్ప, శీనప్ప, మారెన్న, నాగరాజు, కరేగౌడ్, రాజన్న, నాగభూషణ, చనమల్లప్ప, రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి

గుడిబండ, జులై 4 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని పియన్ పాళ్యం గ్రామానికి చెందిన కురుబ నాగరాజు భార్య నాగవేణమ్మ (48) విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగవేణమ్మ తమ పొలంలో ఉన్న బోరు బావి దగ్గర స్టార్టర్ నేల మీద పడిపోయింది. ఆమె ఆ స్టార్టర్‌ను ఎత్తి నిలబెట్టే క్రమంలో విద్యుత్ సరఫరా ఉన్న వైరు తెగి స్టార్టర్ డబ్బాకు తాకడంతో ఆమెకు విద్యుత్‌షాక్ కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమెకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ముగ్గురికి వెళ్లి చేశారు. గ్రామంలో ఈ విషాధ సంఘటన చోటు చేసుకోవడంతో గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అభిమతం

- సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి



మాట్లాడుతున్న బొమ్మనశ్రీరామిరెడ్డి



దృవీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

శింగనమల, జులై 4 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ అభిమతమని సింగిల్‌విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెరవళి లో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యుల దయ దాక్షిణ్యాలతో పథకాలు అందేవని, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికీ వాలెంటరీ వ్యవస్థ ద్వారా నేరుగా అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి దృవీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యోగేశ్వరి, రైతు సంఘం నాయకులు ఎన్‌వి.నారాయణ, పెరవలి గ్రామ సర్పంచు రాజు, తహశృల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలా కుమారి, ఆ పార్టీ నాయకులు గ్రామ సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ఎకరాకు పదివేల సాగుసాయం అందించాలి

- ఏపి రైతు సంఘం సింగనమల నియోజకవర్గం కార్యదర్శి ఎం.రాము





వినతిపత్రం అందజేస్తున్న దృశ్యాలు

గార్లదిన్నె, జులై 4 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో సిపిఐ, రైతు సంఘం నాయకులు ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారులకు అందజేయడం జరిగింది. ఏపి రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సచివాలయాల దగ్గర రైతాంగ సమస్యలు పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు ఇవ్వాలని పిలుపులోభాగంగా కల్లూరు, అగ్రహారం, కల్లూరు 2 సచివాలయాల్లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.రాము, శర్మాస్‌వలి మాట్లాడుతూ.. ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతుకు రెండు లక్షల 45వేల రూఆపయలు రుణభారంతో ఉన్నారు. దేశంలో ఆత్మహత్యల్లో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మహ్మద్ గౌస్, ఎం.మల్లికార్జున, బి.నారాయణస్వామి, వి.అంజినమ్మ, వెంకటేష్, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కురుబ వీరనారప్పను పరామర్శించిన బండారు శ్రావణిశ్రీ



వీర నాగప్పను పరామర్శిస్తున్న బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామానికి చెందిన టీడీపీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కురుబ వీరనారప్ప అనారోగ్యంతో బాధపడుతూ జిలా ్ల కేంద్రంలోని గాయత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ ఆస ుపత్రికి వెళ్లి వీరనారప్పను పరామ ర్శించారు. అనంతరం పెరవలి టీడీపీ నాయకులు మారుతి నాయుడు, కుమార్తె, నార్పల మండలం తుంపెర గ్రామానికి చెందిన రాజు కుమార్తె, యల్ల నూరు మండలం కాచర్ల కొండ గ్రామానికి చెందిన జయ శంకర్‌రెడ్డి కుమార్తె లు ప్రసవించిన విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్య లను, చిన్నారులను ముచ్చటించి వచ్చారు. ఆమె వెంట టీడీపీ నేతలు మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, పెరవలి చిదానంద నాయుడు, బిసి బాబు, గుర్రం లక్ష్మీనారాయణ, దాదులూరు కృష్ణరెడ్డి, రవిశంకర్ తదితరులు ఉన్నారు.

## క్రీడలలో పోటీతత్వం అలవాటు చేసుకోవాలి


గెలుపొందిన జట్టుకు బహుమతిని అందజేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

బత్తలపల్లి, జూలై 4 ప్రభాతవార్త : ప్రతి ఒక క్రీడాకారుడు ఆటలలో పోటీతత్వం అలవాటు చేసుకున్నపుడే గెలువు సాధ్యమవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత, కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్ లు అన్నారు. మంగళవారం మండలంలోని గంటాపురం గ్రామంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ క్రికెట్ టోర్నమెంటు ఫైనల్ మ్యాచ్ అశోక్ ఎలెవన్, సందీప్ ఎలెవన్ జట్ల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హజరైన వారు క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో జరిగిన పోటీలో గెలుపొందిన అశోక్ ఎలెవన్ జట్టుకు ట్రోఫీతో పాటు నగదు బహుమతిని అందజేశారు. గెలిచిన జట్టుకు రూ. లక్ష రూపాయలు, ఓడిన జట్టుకు రూ. 50వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్రీడాపోటీలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. క్రీడాకారులు స్నేహభావంతో మెలగాలన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు అధ్యక్షులు చల్లా శ్రీనివాసులు, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, గంటాపురం జగ్గు, సతీష్, సురేంద్ర, అమర్నాథ్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**- టిడిపి అధికారంలోకి వస్తే బిసిలకు రక్షణ చట్టం**


మహిళలకు మ్యానిఫెస్టోను వివరిస్తున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి

బత్తలపల్లి, జూలై 4 ప్రభాతవార్త : వైకాపా పాలనలో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకురావడం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని రామాపురం, కోడేకండ్ల, ఓబుళాపురం, చిన్నేకుంటపల్లి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు మిని మహానాడులో ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రతులను పంచిపెట్టారు. అనంతరం మ్యానిఫెస్టోలోని విషయాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బిసిలకు రక్షణ చట్టం తీసుకువస్తారన్నారు. దీంతో బిసిలకు భద్రత వుంటుందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటినుంచి రైతాంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశాడన్నారు. నిరుద్యోగ సమస్యతో యువకులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబునాయుడు మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలుచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, సురేంద్ర. కేశవ, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, రవి, పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి


రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గంగలక్ష్మి ఫైల్‌ఫోటో

బత్తలపల్లి, జులై 4 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం బత్తలపల్లి పోలీసలు తెలిపిన వివరాల మేరకు ధర్మవరం పట్టణం రాజేంద్రనగర్‌కు చెందిన గంగలక్ష్మి(52) తన కుమారుడు వెంకటేష్‌తో కలసి ద్విచక్రవాహనంలో డి.చెర్లోపల్లిలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి సాయంత్రం ధర్మవరానికి బయలుదేరారు. ద్విచక్రవాహనం తహశీల్దార్ కార్యాలయం సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న వాహనాల లైటింగ్‌కు రోడ్డ గుంతలు కనిపించక అలాగే వెళ్లడంతో కుదుపులకు గంగలక్ష్మి అదుపుతప్పి కిందపడిందన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమెను ఆర్డీటి ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు తెలిపారు. పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు వున్నట్లు తెలిపారు.

## పంటనష్ట పరిహారంలో రైతులకు తీవ్ర అన్యాయం


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

బత్తలపల్లి, జులై 4 ప్రభాతవార్త : ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన పంటల బీమాతో పాటు పంట నష్ట పరిహారంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని టిడిపి నాయకులు ధ్వజమెత్తారు. మంగళవారం మండలకేంద్రంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్ తదితరులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతులు ఎక్కువగా వేరుశనగపంట సాగుచేస్తారని, గతంలో టిడిపి అధికారంలో వున్నప్పుడు చంద్రబాబునాయుడు రైతులకు ఇతోధిక సాయం అందజేసారన్నారు. వైసిపి ప్రభుత్వంలో రైతులు నడ్డి విరిగేలా వ్యవహరిస్తున్నారన్నారు. 2019లో అసెంబ్లీ సాక్షిగా ఉమ్మడి జిల్లా రైతులకు రూ. 2వేల కోట్లు ప్రకటించారని, నేటికి ఆ పరిహారం ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. 2022, 23లో విడుదల చేసిన పరిహారం సాగుచేసిన పంటలకు కాకుండా తక్కువగా సాగుచేసిన పంటలకు అరకొర పరిహారం అందజేసి చేతులు దులుపుకున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన నాటినుండి రాష్ట్రంలో రైతాంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. టిడిపి ప్రభుత్వంలో రైతులకు అవసరమైన పనిముట్లు అందజేశారని ఈ ప్రభుత్వంలో ఎటువంటి పనిముట్లు ఎరువులు అందజేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, చల్లా శ్రీనివాసులు, సురేంద్ర, సుబ్బరాయుడు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ల, ఆమిద్యాలలో జగనన్న సురక్ష క్యాంపులు

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని రాకెట్ల, ఆమిద్యాల గ్రామాల్లో మంగళవారం ఆయా గ్రామాల సర్పంచులు శివమ్మ, శ్రీరాములు అధ్యక్షతన జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపులు జరిగాయి. మండల ప్రత్యేకాధికారి కుష్బు కొఠారితోపాటు ఎంపీడీఓ పి.చంద్రమౌళి, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైఎస్ ఎంపీపీలు వై.శ్రీనాథ్‌రెడ్డి, యం.నరసింహులు, కమ్మ, ఎంబీసీ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు బి.తేజోనాథ్, జోగి వెంకటేష్ పెన్నహోబిళం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్ తదితరులు హాజరైన దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఫీజు లేకుండా 11 రకాల సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దయ్యాల నాగరాజు, మూలగిరిపల్లి ఓబన్న, వద్దే ఆంజినేయులు,

## వర్షాభావ పరిస్థితులు లేనందునే వేరుశెనగకు బీమా మంజూరు కాలేదు

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త : 2022 ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు లేనందునే వేరెశెనగ పంటకు బీమా మంజూరు కాలేదని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ తెలిపారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వేరుశెనగ వాతావరణం మీద ఆధారపడిన బీమా అని గత సంవత్సరం ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు, డ్రైస్పెల్ (వర్షానికి వర్షానికి మధ్య 21 రోజులు ఎడం) లేనందున బీమా మంజూరు కాలేదన్నారు. కంది పంట దిగుబడి ఆధారిత బీమా అని కంది పంటలో పంటకోత ప్రయోగాల్లో దిగుబడి సాధారణ దిగుబడికి సమాన దిగుబడి రావడంవల్ల కందికు బీమా మంజూరు కాలేదన్నారు. రైతులు ఈ విషయాలను గమనించి సహకరించాలని ఏఓ కోరారు.

## బీజేపీ ప్రభుత్వంలో దేశంలో పెరిగిన నిరుద్యోగం, ధరలు..!

**-విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్**


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త : దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొమ్మిదేళ్ళ పాలనలో సాధించిన ప్రగతి ఏమైనా ఉందంటే నిరుద్యోగం, ధరల పెరుగుల మాత్రమేనని అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అన్నారు. 2024లో మళ్లీ అధికారంలోకి రావాలని మత విభజన పేరుతో ఉమ్మడి పౌరసత్వం (యూనిఫామ్ సివిల్ కోడ్) తీసుకురావడానికి కుట్రలు చేస్తోందన్నారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సి.జాఫర్ మాట్లాడుతూ దేశంలో వివిధ మతాలు, ఆచారాలు కల్గిన 140 కోట్ల మంది ప్రజలు భీన్నత్వంలో ఏకత్వంగా కలిసి మెలసి ఉంటున్నారని అయితే ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ సంస్థలు ఇతర మతాల ఆచార వ్యవహారాలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. స్వయంగా ప్రధాని మోడీ జూన్ 27న మధ్యప్రదేశ్‌లో ఉమ్మడి పౌరసత్వం గురించి మాట్లాడారన్నారు. త్వరలో జరిగే పార్లమెంటు సమావేశాల్లో యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్లు పెట్టేందుకు వ్యూహ రచన చేస్తున్నారన్నారు. బీజేపీ అధికారంలోవున్న ఉత్తరాఖండ్‌లో ఆర్డినెన్స్ ద్వారా ఉమ్మడి సివిల్ కోడ్ తీసుకురావడానికి ముసాయిదా సిద్ధం చేశారన్నారు. దేశంలో ముస్లీంలందరినీ చంపాలని, ఇస్లాం మతాన్ని ఖతం చేయాలని కొన్ని హిందూ సంస్థలు ప్రకటనలు చేస్తున్నా అలాంటి వారిపై కేసులు కూడా నమోదు కావడంలేదన్నారు. ఓట్ల దాహం కోసం బీజేపీ ఎంతో సుందరమైన మణిపూర్ రాష్ట్రాన్ని మంటల్లో తగలబెట్టిందన్నారు. రాష్ట్రంలోవున్న మైతీలు, కుక్కిల మధ్య ఘర్షణలను సృష్టించడంవల్ల 160 మంది పౌరులు చనిపోయారని 1.5 లక్షల మంది సర్వమూ కోల్పోయి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారన్నారు. ఏపీలో యూనిఫామ్ సివిల్ కోడ్‌ను వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు వ్యతిరేకించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశవరెడ్డి, తాలుకా కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్, గిరిజన సంఘం నాయకులు రామాంజినేయులు, చెన్నరాయుడు, నాయకులు తలారి మల్లికార్జున, సుల్తాన్, రమేష్, నారాయణమ్మ, రామాంజినేయులు, గోపాల్, నాగరాజు, రమణప్ప, శ్రీరాములు, మల్లేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## నెరమెట్ల జగనన్న కాలనీలో జేజేఎం కింద ఇంటింటికీ కుళాయిలు

**-రూ.2.5 లక్షల మండల నిధులతో సీపీడబ్ల్యూ స్కీమ్ పైప్‌లైన్‌కు మరమ్మతులు**

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంలోని జగనన్న కాలనీలో జల్ జీవన్ మిషన్ కింద కాలనీలోని 125 గృహాలకు ఇంటింటికి కుళాయిలు ఏర్పాటయ్యాయి. మంగళవారం గ్రామ సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్ దగ్గరుండి ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇప్పించారు. ఈక్రమంలోనే సీపీడబ్ల్యూఎస్ స్కీమ్‌కు చెందిన పైప్‌లైన్‌కు మండల పరిషత్ నిధులు 2.5 లక్షల రూపాయల నిధులతో మరమ్మతులు చేయించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీలో మౌళికసదుపాయాల కల్పనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటున్నామని అన్నారు. ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా చూడటం కోసం ప్రధాన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించామన్నారు.

## బీమా కోసం నింబగల్లు సచివాలయం ముందు రైతుల ధర్నా

**-అన్ని పంటలకు బీమా వర్తింపచేయాలని డిమాండ్**


నింబగల్లు గ్రామ సచివాలయం అధికారులకు వినతిపత్రం అందిస్తున్న రైతులు

ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలోని సచివాలయం ముందు రైతులు మంగళవారం బీమా పరిహారం కోసం ధర్నా నిర్వహించారు. రైతుల ఆందోళనకు స్థానిక టీడీపీ నాయకులు కొంకా సిద్దప్ప నాయకత్వం వహించగా రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని పంటలకు బీమా మంజూరు చేయకుండా కేవలం ఒకటి రెండు పంటలకు మాత్రమే బీమా ఇచ్చిందని మండిపడ్డారు. రైతు ప్రభుత్వమని చెప్పుకునే వైసీపీ ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేసిందని వాపోయారు. 2022 ఖరీఫ్, రబీ పంట కాలంలో వేరుశెనగ, కంది, మిరప, పప్పుశెనగ, ధనియాలు, కంది, పత్తి, చీని, పొద్దుతిరుగుడు తదితర అన్ని పంటలను సాగుచేస్తే అకాల వర్షాలు, నల్లతామర తెలుగు తదితర కారణాలతో పంటలకు నష్ట వాటిల్లిందన్నారు. అయితే ప్రభుత్వం అతితక్కువ విస్తీర్ణం సాగైన ఒకటి రెండు పంటలకు మాత్రమే మంజూరు చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వం రైతులకు జరిగిన కష్టనష్టాలను మానవతా దృక్పదంతో అర్థం చేసుకొని అన్ని పంటలకు బీమా మంజూరు చేయాలని కోరారు. ధర్నా అనంతరం సచివాలయం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు నేలపాటి రాంబాబు, అశోక్, దాము

## కొల్లాపూర్ అమ్మ జాతరలో పాల్గొన్న సవితమ్మ,నిమ్మల కిష్టప్ప


కొల్లాపూర్ అమ్మకు పూజలు జరిపిస్తున్న సవితమ్మ

రొద్దం, జూలై 4, ప్రభాతవార్త: మంగళవారం పెద్దపల్లి గ్రామంలో కొల్లాపూర్ అమ్మకు సవితమ్మ, నిమ్మల కిష్టప్ప నాయకులు పూజా కార్యక్రమం జరిపించారు. పెద్దపల్లి గ్రామంలో ఊరిదేవర సందర్భంగా సవితమ్మకు అభిమానులు పెద్ద ఎత్తున బాణసంచా పేల్చుతూ స్వాగతం పలికారు. గ్రామంలో అందరిని అప్యాయంగా పలకరిస్తూ వారి బాగోగులు అడిగి తులుసుకుంది. అనంతరం రాము స్వగృహ:లో వచ్చిన వారందరికి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాధవ నాయుడు, వెంకటరామిరెడ్డి, టైలర్ ఆంజనేయులు, శ్రీరాములు, సోము, వీరాంజనేయులు, సిద్దన్న, లింగప్ప, త్రివేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ అమ్మ జాతరలో పాల్గొన్న బి.కె.పార్థసారథి


జాతరలో పాల్గొన్న దృశ్యం

రొద్దం, జూలై 4, ప్రభాతవార్త: పెద్దపల్లి గ్రామం కొల్లాపూర్ అమ్మ జాతరకు బి.కే.పార్థసారథి తమ మొక్కులు తీర్చుకొని పూజ కార్యక్రమాలు జరిపించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో మంగళవారం పెద్ద ఎత్తున కొల్లా పూర్ అమ్మకు పొట్టేలు బలి ఇచ్చి గ్రామస్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు జరిపిస్తూ, బంధువులు రాకతో గ్రామం జనంతో కిక్కిరిసిపోయింది. వచ్చిన వారందరికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రొద్దం నరసింహులు, సుబ్బరత్నమ్మ, ఈ. చిన్నప్పయ్య, నాయుడు, వెంకటరాముడు, నరహరి, ఈసీ హరీష్, మురళి, వెంకటేష్. లీలావతి, తులసి, రాజప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాపకోసం రోడ్డెక్కిన తల్లిదండ్రులు

**- పాప ఆచూకి తెలపండి - ప్రధాన సర్కిల్స్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయండి - షాఫియా తల్లిదండ్రులు పోలీసులకు విజ్ఞప్తి**


మాట్లాడుతున్న షాఫియా తల్లి

పెనుకొండ, జూలై 4 ప్రభాతవార్త : తమ బిడ్డ తప్పిపోయి 20 రోజులు గడిచిన ఆచూకీ తెలియరాలేదని పోలీసులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ తప్పిపోయిన షాఫియా తల్లిదండ్రులు మంగళ వారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగా తమ బిడ్డ ఆచూకీ తెలియడం లేదంటూ రెండు గంటలపాటు రోడ్డుకు అడ్డుగా రాళ్లు పెట్టి వినూత్న రీతిలో తల్లిదండ్రులు బంధువులు నిరసన చేపట్టారు. దీతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య తలెత్తింది. అనంతరం కియా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ వెంకటరమణ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులకు నచ్చజెప్పి నిరసనలు విరమింపజేశారు. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు షేక్ రేష్మ, షేక్ ఖలీల్ మాట్లాడుతూ.. పాప అదృశ్యమై 20 రోజులు అవుతున్న ఆచూకీ తెలియలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థ పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థ పట్టణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇలాంటి చెల్లెల వల్ల తల్లిదండ్రులు కడుపుకోత తగ్గుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.


రోడ్డుకు అడ్డుగా రాళ్లు వేస్తున్న నిరసనకారులు

## పేదల పాలిట వరం జగనన్న సురక్ష పథకం


అబ్బిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న దృశ్యం

ధర్మవరం, జూలై 4, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదల పాలిట వరంగా మారిందని, 11 రకాల సర్టిఫికెట్లను అతి కొద్ది రోజుల్లోనే ఆవ్వడం అనేది ప్రగతికి నిదర్శనమని మున్సిపల్ ఛైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ మండి శేషన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తొలిసారిగా ఆరవ, ఏడవ, ఎనిమిదవ వార్డులలో గల శివానగర్, తిక్కస్వామి నగర్, కేశవ నగర్‌లలోఇ ప్రజలనిమిత్తం మంగళవాకం శివానగర్‌లోని పార్కునందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దిదారులకు సర్టిఫికెట్లను ఛైర్మన్, కమిషనర్, ఈ వార్డు కౌన్సిలర్ల చేతుల మాదుగా పంపిణి చేశారు. పట్టణంలోని ప్రజలందరికి 11 రకాల సర్టిఫికెట్లను అందజేసేందుకు ఈనెల 4 తేది నుండి 24వ తేది వరకు నిరందరంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని వార్డులలో కలసి 2,270దరఖాస్తులు వచ్చాయని వాటినికూడా పర్యవేక్షణ జరిపి, త్వరలోనే సర్టిఫికెట్లను పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గద్దంవరలక్ష్మిబ్రహ్మయ్య ఆచారి, మాసనపల్లి సాయి కుమార్, టిపిఓ సుబ్బరాయుడు, ఎన్నికల తహశీల్దార్ అనిల్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఆనంద్ డిఈ వన్నూరు స్వామి, సచివాలయ అడ్మిన్లు శంకర్‌రెడ్డి, వెంకటేశులు, సచివాలయ ఉద్యోగులు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు


గ్రంథాలయంలో అల్లూరి జయంతి వేడుకల దృశ్యం

ధర్మవరం, జూలై 4, ప్రభాతవార్త: మన తెలుగు జాతి గర్వించదగ్గ బిడ్డ, మన్యం వీరుడు, అల్లూరి సీతారామరాజు అడుగుజాడల్లో అందరూ నడవాలని, గ్రంథలయ అధికారి అంజల సౌభాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్‌నగర్‌లో గల గ్రంథలయ ప్రధాన శాఖలో అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలను పాఠకల నడుమ ఘనంగా నిర్వహించారు. తదుపరి అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ తెల్లదొరల కబంధ హస్తాల నుంచి మన దేశాన్కిఇ స్వాతంత్రం తెప్పించడానికి అల్లూరి ప్రాణాలను పణంగా పెట్టిన మహనీయ వ్యక్తి అని తెలిపారు. అల్లూరి సీతారామరాజు దేశానికి చేసిన సేవలు ప్రజలకు దేశభక్తిని వివరించిన వైనం వారు పాఠకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సత్యనారాయణ, శివమ్మ, రమణా నాయక్, గంగాధర్, గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెన్షనర్ల ఆధ్వర్యంలో జయంతి, వర్ధంతి వేడుకలు


పెన్షనర్లు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 4 ప్రభాతవార్త : పట్టణంలోని పెన్షనర్ల కార్యాలయంలో మంగళవారం పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని, ఆధ్యాత్మికవేత్త వివేకానందుని, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి వేడులను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా రంగాల్లో వారు చేసిన కృషిని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు అబూబకర్, కార్యదర్శి కుళ్లాయిబాబు, నాయకులు సర్వాంభ, రామమోహన్, విజయలక్ష్మి, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నాగేశం, నారాయణ, షఫి, గోవిందప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గడపగడపకు ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, జూలై 4 ప్రభాతవార్త : మండలంలోని కరిడికొండ, ధర్మాపురం గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయం నుండి పత్రికా ప్రకటన వెలువడింది. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు హాజరు కావాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి


మహిళ మృతి చెందిన దృశ్యం

గుత్తి, జూలై 4 ప్రభాతవార్త : గుత్తి శివారు ప్రాంతంలోని కొత్తపేట సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దస్తగిరమ్మ (57)అనే మహిళ మృతి చెందింది. యాడికికి చెందిన చిన్నవీరయ్య, దస్తగిరమ్మ దంపతులు మోటర్‌సైకిల్‌పై స్వగ్రామానికి వెళుతుండగా ప్రమాదవశాత్తు టైరు పేలి వాహనం అదుపుతప్పింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆమెను ఆసుపత్రికి తరలించగా మృతి చెందింది. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా కొల్హాపురి మహాలక్ష్మి ఉత్సవాలు

**- ముఖ్య అతిథిగా గుండుమల**


కొల్హాపురి మహాలక్ష్మిని అలంకరించిన దృశ్యం

అగళి, జులై 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామంలో 12 సంవత్సరాల అనంతరం కొల్హాపురి మహాలక్ష్మి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. బ్యాడిగెర నుంచి దేవిని ఇరిగేపల్లికి రప్పించి మూడు రోజులపాటు ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున గ్రామంలో జాతర జరిగింది. చుట్టుపక్కల గ్రామస్తులు బంధువులు వందలాది మంది ఈ ఉత్సవాలకు హాజరయ్యారు. దేవి మూల విరాట్‌ను, ఉత్సవ విగ్రహాలను రంగురంగుపూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి జరిగింది. మహిళలు మహాలక్ష్మికి, మారెమ్మకు, కరియమ్మ దేవతకు హాజరతులు పట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు వచ్చిన బంధువులకు, మిత్రులకు, చుట్టుపక్కల గ్రామాల వారికి భోజన ఏర్పాట్లు చేశారు.


హారతులు మోస్తున్న మహిళలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు


రోడ్డు ప్రమాదం జరిగిన దృశ్యం

అగళి, జులై 4 ప్రభాతవార్త : మండల కేంద్రమైన అగళి దాబా సమీపంలో మారుతివ్యాన్ ద్విచక్ర వాహనం ఢీ కొని వన్నారుణపల్లి గ్రామానికి చెందిన మంజునాథ్‌కు తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో 108 వాహనానికి సమాచారం అందించారు. అందులో చికిత్స చేస్తూ ఆసుపత్రికి తరలించారు.

## వైకాపా జగనన్న సురక్ష పథకాలతో భారమే తప్ప ప్రజలకు ప్రయోజనం లేదు

**- మాజీ ఎమ్మెల్సీ గుండుమల**


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, జులై 4 ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న వైకాపా పాలనలో రాష్ట్రంలో ప్రజలంతా నరకం అనుభవించారని ముఖ్యమంత్రి జగన్ అనాలోచిత నిర్ణయాలతో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ధ్వజమెత్తారు. మంగళవారం బాలాజీ నగర్ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నాలుగేళ్లుగా బటన్‌లు నొక్కి సంక్షేమ పతకాలు అమలు చేస్తున్నామని పదేపదే ఒక చేతితో చెవులకు కమ్మలు ఇచ్చి మరో చితితో నక్లీసు కాజేస్తున్నారని మండి పడ్డారు. వైకాపా సంక్షేమ పథకాలతో ప్రజలపై భారమే తప్ప ఎవరికీ ప్రయోజనకరంగా లేవని పేర్కొన్నారు. యువనేత లోకేష్‌బాబు పాదయాత్రలో మహిళలు, రైతులు, యువతకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పేరుతో తేదేపా అధినేత చంద్రబాబు బ్రహ్మాస్త్రం లాంటి అస్త్రాలు తేదేపా నాయకులు, కార్యకర్తలకు అందించారని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శ్రమించాలని పిలుపునిచ్చారు. నాలుగేళ్లలో ప్రజాధనాన్ని సీఎం జగన్ దుర్వినియోగం చేశారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని, వైకాపా ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా కాలయాపన చేసిన జగన్ అసమర్థతను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకొచ్చేందుకే సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. పేద వాడు సంతోషంగా ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే జగన్‌రెడ్డి టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించట్లేదని దుయ్యబట్టారు. డ్రగ్స్, గంజాయి వ్యాపారం చేస్తూ పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెడు మార్గాలకు సీఎం జగనే దారి చూపిస్తున్నారని ఆరోపించారు. నాసిరకం మద్యం సరఫరా చేస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలకు చెడు అలవాట్లకు బానిసలను చేసి డబ్బులు దోచుకుంటూన్నరని ధ్వజమెత్తారు. మట్టి, ఇసుక, సిమెంట్ ధరలను భారీగా పెంచేశారని, పేదవాడు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా చేశారన్నారు. ఎ న్నికలు వస్తున్నాయనే సత్వర పరిష్కారం కోసమంటూ జగనన్న సురక్ష అంటున్నారని, గతంలో ప్రారంభించిన స్పందన, జగనన్నకు చెబుదాంకు ఏమైనా వ్యత్యాసముందా అని ఆయన ప్రశ్నించారు. నాలుగేళ్లలో స్పందనకు కాళ్లరిగేలా తిరిగా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, మనోహర్, డాక్టర్ కృష్ణమూర్తి, గోపాలప్ప, ఐటిడిపి తాలూకా అధ్యక్షులు కాంతరాజు పాల్గొన్నారు.

## భాస్కర్‌ను సన్మానిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు


ఎంఈఓను సన్మానిస్తున్న దృశ్యం

రొద్దం, జూలై 4, ప్రభాతవార్త: రొద్దం రెండవ ఎంఈఓగా జె.భాస్కర్ మంగళవారం బాధ్యతలు చేపట్టాడు. నూతిమడుగు ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న జె.భాస్కర్‌కు రొద్దం మండలానికి రెండవ ఎంఈఓగా బాధ్యతలు చేపట్టడంతో ఏపీటీఎఫ్ నాయకులు ప్రధానోపాధ్యాయులు ఎంఈఓను ఘనంగా సన్మానించారు.

## జగనన్న సురక్ష పథకం ద్వారా నీరు పేదలకు లబ్ది


దృవీకరణ పత్రాలను అందిస్తున్న దృశ్యం

అమరాపురం, జూలై 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని మద్దనకుంట యందు ఎంపిడిఓ మునిస్వామి ఆధ్వర్యంలో, నిద్రగట్ట యందు తహశీల్దార్ రమేష్ బాబు, డిప్యూటి తహశీల్దార్ గుర్నుబహ్మ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకం గ్రామ సభలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిటిసి స్వారక్క నరసింహమూర్తి, ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ క్రిష్ణమూర్తి, లో నిద్రగట్ట సర్పంచ్ రాధమ్మ లోకేష్, ఎంపిటిసి మంజునాథ్, గ్రామ కార్యదర్శి శర్మ, ఈరన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పిటిసిలు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి సురక్ష పథకం ద్వారా ప్రజలకు కావలసిన సర్టిఫికెట్టను అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఎంపిడిఓ మునిస్వామి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం కింది 11 రకాల వివిధ దృవికరణ పత్రాలను ఉచితంగా అందించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈయన కోరారు. ఈ కార్యక్రమంలో శివలింగప్ప, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

